నేటి నుంచి బడిగంట



సర్కారు స్కూళ్లలో సమస్యల స్వాగతం

› 5


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


బుధవారం WEDNESDAY 12.6.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 07 ‖ వెల (Price) రూ.6.50


షష్ఠి

బుధవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-51. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: షష్ఠి రాత్రి 7-17 వరకు. నక్షత్రం: మఖ రాత్రి 2-13 వరకు. వర్జ్యం: పగలు 12-56 నుంచి పగలు 2-51 వరకు. రాహుకాలం: పగలు 12-56 నుంచి పగలు 2-41 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-49 నుంచి పగలు 12-42 వరకు. అమృతకాలం: రాత్రి 11-32 నుంచి రాత్రి 1-18 వరకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## తప్పిన మాటపై నిరసన బాట







### ఏఈఈ అభ్యర్థుల ఆందోళన

రిజల్ట్ ప్రకటించాలని మోకాళ్లపై కూర్చొని నిరసన

నియామక పత్రాలు ఎప్పుడిస్తారు?: హరీశ్‌రావు › 3

సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తయ్యి మూడునెలలు దాటినా.. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ (ఏఈఈ) తుది ఫలితాలను ప్రకటించకపోవడం, పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వకపోవడంపై నిరుద్యోగులు నిరసనకు దిగారు. మంగళవారం గాంధీభవన్ ముందు మోకాళ్లపై కూర్చొని ధర్నా చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆఫీసునూ వారు ముట్టడించారు.

### వేతన వెతలు.. తీర్చేదెన్నడు?

మూడు నెలలుగా ప్రభుత్వం వేతనాలు చెల్లించడం లేదు › 3

సీఎం నివాసానికి తరలివచ్చిన నిజామాబాద్ ఏఎన్‌ఎంలు

### గురుకుల అభ్యర్థుల మొర వినండి

నియామకాల్లో అవకతవకలపై చర్యలు తీసుకోవాలని ధర్నా

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసం వద్ద మోకాళ్లపై కూర్చొని నిరసన › 3



### ఎడ్‌సెట్ ఫలితాల్లో అమ్మాయిల హవా

96.54 శాతంతో సత్తాచాటిన విద్యార్థినులు

మొత్తం 28 వేల మంది పరీక్షార్థులు క్వాలిఫై › 9

### ఏపీ ఎప్‌సెట్లో తెలంగాణ టాప్

అగ్రికల్చర్ ఇంజినీరింగ్‌లో శ్రీశాంత్‌రెడ్డికి ఫస్ట్‌ర్యాంక్ › 9

### నేడే టెట్ ఫలితాలు

2.3 లక్షల మంది హాజరు › 9


ఇప్పటికే ప్రాథమిక కీ విడుదల



### ఒడిశా సీఎంగా మోహన్ మాఝీ

బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఎన్నుకొన్న ఎమ్మెల్యేలు › 7

కనక్ వర్ధన్ సింగ్, ప్రవతి పరీదాలకు డిప్యూటీ హోదా



### మూడ్రోజులు భారీ వర్షాలు

› 2

రాష్ట్రమంతా నైరుతి విస్తరణ

రాజధానిలో పలుచోట్ల వాన

# 7 తెలంగాణ మండలాలిస్తేనే ప్రమాణం చేశా



నా ఒత్తిడితోనే మోదీ ఆగమేఘాలపై ముంపు మండలాల ఆర్డినెన్స్ తెచ్చారు

**మోదీ-బాబు మిలాఖత్ మరోసారి బట్టబయలు**

- లేకపోతే సీఎంగా ప్రమాణం చేయబోనని చెప్పా
- 2014నాటి విషయాన్ని వెల్లడించిన చంద్రబాబు
- 'పురిటి బిడ్డ' నుంచి మండలాలు లాగేసిన ప్రధాని
- టీడీపీతో సఖ్యత కోసం తెలంగాణకు అన్యాయం
- బాబు నోటి వెంటే అసలు వాస్తవం బయటకు
- మండలాల్ని వెనక్కి తెస్తామంటూ మ్యానిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్.. ఇప్పుడు బాబు మాటపై మౌనం

హైదరాబాద్, జూన్ 11 (నమస్తే తెలంగాణ): తెలంగాణలోని ఏడు మండలాలను ఇస్తేనే, తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తానని చెప్పడం వల్లనే.. 2014లో మోదీ ప్రభుత్వం వాటిని ఏపీలో విలీనం చేసిందని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రబాబు మంగళవారం అమరావతిలో నిర్వహించిన టీడీపీఎల్పీ సమావేశంలో ఆనాటి కుట్ర కోణాన్ని బయటపెట్టారు. 2014లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తాను, ప్రధానిగా నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చామని గుర్తుచేశారు. అయితే, నాడు పోలవరం ప్రాజెక్టు కింద ముంపునకు గురయ్యే తెలంగాణలోని ఏడు మండలాలను ఏపీకి ఇస్తే తప్ప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోనని స్పష్టంచేశానని › 2వ పేజీలో



**లోన్ కోసం లైన్**

వానకాలం సీజన్ ప్రారంభమైనా.. పెట్టుబడి సాయం అందకపోవడంతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. మంచిర్యాల జిల్లా నెన్నెల గ్రామీణ బ్యాంక్ వద్ద రుణాల కోసం రైతులు మంగళవారం ఇలా బారులు తీరారు.

## పెట్టుబడి సాయం వాయిదా పద్ధతిలో?

తొలుత 5వేలు.. తర్వాత 2500 ఇచ్చే యోచనలో సర్కార్

- రైతుభరోసా విధివిధానాల ఖరారు మరింత ఆలస్యం
- అసెంబ్లీలో చర్చించాకే నిర్ణయిస్తామన్న సీఎం రేవంత్
- రైతులకు పెట్టుబడి సాయమూ ఆలస్యమయ్యే చాన్స్
- దీంతో పాత పద్ధతిలోనే పంపిణీకి ప్రభుత్వ యోచన
- మార్గదర్శకాలపై వ్యవసాయశాఖకు అందని ఆదేశాలు
- సీజన్ ప్రారంభమవడంతో రైతుల ఎదురుచూపులు

హైదరాబాద్, జూన్ 11 (నమస్తే తెలంగాణ): ఈ వానకాలం సీజన్‌లోనూ పాత పద్ధతిలోనే పెట్టుబడి సాయం (రైతుబంధు) పంపిణీ చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది. రైతుభరోసా మార్గదర్శకాల రూపకల్పనలో ఆలస్యమే ఇందుకు కారణమనే చర్చ వ్యవసాయశాఖలో జరుగుతున్నది. ఇప్పటికే వ్యవసాయ సీజన్ మొదలైంది. వర్షాలు కురుస్తుండటంతో రైతులు సాగు పనులు మొదలుపెట్టారు. దీంతో పెట్టుబడి సాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం జూన్ నెలాఖరు నుంచే రైతుబంధు పంపిణీ మొదలుపెట్టేది. ప్రస్తుత పరిస్థితుల్లో అది సాధ్యమయ్యేలా › 2వ పేజీలో

## విద్యుత్తు ఒప్పందాలపై వివరణ ఇవ్వండి



- కేసీఆర్‌కు లేఖ రాసిన విచారణ కమిషన్ › 2
- ఈ నెల 15లోగా వివరణ ఇవ్వాలని సూచన
- జూలై 30 వరకు గడువు కోరిన మాజీ సీఎం
- గడువులోగా నివేదిక ఇస్తాం: నర్సింహారెడ్డి
- మొత్తం 25 మందికి లేఖలు రాసినట్టు వెల్లడి

## తప్పుడు సమాచారం ఇస్తే కఠిన చర్యలు



- 25లోపు అఫిడవిట్లు సమర్పించాలి
- నిర్మాణ సంస్థలను పిలిచి విచారిస్తాం
- బరాజ్‌లు సరిగా పనిచేస్తే ప్రజలకు మేలే
- కాళేశ్వరంపై న్యాయ విచారణ › 2
- కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్



## మంత్రులకు ల్యాండ్ క్రూజర్!

- అత్యాధునిక మాడల్ కార్లు కేటాయింపు
- కొత్తవి కొన్నారా? పాతవే ఇచ్చారా?
- సర్కారు దుబారాపై నెటిజన్ల విసుర్లు › 2



## వాస్తు మార్పులు ముమ్మరం?

› 5

- రాష్ట్ర సెక్రటేరియట్‌లో వేగంగా పనులు
- ఈశాన్యం గేటు నుంచి సీఎం రాకపోకలు
- వెనుక గేటుకు సమీపంలోని దుకాణాలు తొలగించాలని అధికారులకు ఆదేశాలు?



## ఇచ్చిందెవరు? రద్దు ఎందుకు?

- ఐదు మద్యం కంపెనీలకు ఇచ్చిన అనుమతులపై విచారణ జరపాలి
- ఇందుకు బాధ్యులెవరో తేల్చాలి › 3
- మంత్రి రాతపూర్వక వివరణ ఇవ్వాలి
- బీఆర్‌ఎస్ నేత క్రిశాంక్ డిమాండ్



## బూడిదనూ వదలని మంత్రి పొన్నం

- రాష్ట్రంలో 'ఆర్పీ ట్యాక్స్' దందా › 3
- ఫ్లైయాష్ రవాణాలో భారీ కుంభకోణం
- అనుమతి కంటే రెండింతలు రవాణా
- రోజుకు 300 లారీల ఫ్లైయాష్ రవాణా
- ఒక్కోదానిపై 30 వేల అక్రమ సంపాదన
- ఎన్టీపీసీ తీరుపై ఢిల్లీలో ఫిర్యాదు చేస్తాం
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

## ఏటా రెండుసార్లు అడ్మిషన్లు

**జూలై- ఆగస్టు, జనవరి- ఫిబ్రవరి మధ్య ప్రవేశాలు**

**వర్సిటీలు, ఉన్నత విద్యాసంస్థల్లో కొత్త విధానం**

**2024-25 విద్యాసంవత్సరం నుంచి అమల్లోకి**

**వెల్లడించిన యూజీసీ చీఫ్ జగదీశ్‌కుమార్**

న్యూఢిల్లీ, జూన్ 11: విదేశీ విశ్వవిద్యాలయాల్లో అవలంబిస్తున్నట్టుగా భారతీయ విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థల్లో ఏడాదికి రెండుసార్లు అడ్మిషన్లు తీసుకునే కొత్త విధానం అమలులోకి రానున్నట్టు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) చీఫ్ జగదీశ్ కుమార్ వెల్లడించారు.



2024 - 25 విద్యాసంవత్సరం నుంచి ఈ విధానం అమలులోకి వస్తుందని, ప్రతియేటా జూలై - ఆగస్టులో, జనవరి - ఫిబ్రవరిలో అడ్మిషన్ల ప్రక్రియ జరుగుతుందని ఆయన పీటీఐకి తెలిపారు. ఈ విధానం చాలా మంది విద్యార్థులకు మేలు చేస్తుందని అన్నారు. ఫలితాల వెల్లడిలో ఆలస్యం, ఆరోగ్య, వ్యక్తిగత కారణాల వల్ల జూలై - ఆగస్టులో అడ్మిషన్ పొందలేని వారు జనవరి - ఫిబ్రవరిలో పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఒకసారి అడ్మిషన్ పొందలేకపోయిన విద్యార్థులు మళ్లీ అడ్మిషన్ కోసం ఏడాది పాటు ఎదురుచూస్తూ కాలం వృథా చేసుకోవాల్సిన అవసరం ఉండదని తెలిపారు. ఈ విధానం › 7వ పేజీలో

## నీట్ ఆరోపణలపై జవాబివ్వండి

- కేంద్రం, ఎన్టీఏ, బీహార్ సర్కార్‌కు సుప్రీం ఆదేశం
- అక్రమాల ఆరోపణలతో పరీక్ష పవిత్రతకు భంగం
- విద్యార్థుల పిటిషన్లపై విచారణలో ధర్మాసనం
- నీట్ కౌన్సెలింగ్‌పై స్టే ఇచ్చేందుకు నిరాకరణ
- విచారణను జూలై 8కి వాయిదా వేసిన బెంచ్




న్యూఢిల్లీ, జూన్ 11: వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం జరిగిన నీట్ యూజీ పరీక్షను మళ్లీ నిర్వహించాలని దాఖలైన పిటిషన్‌పై సమాధానం తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వం, పరీక్ష నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ)ని సుప్రీం కోర్టు ఆదేశించింది. నీట్ యూజీ పరీక్షా పత్రం లీక్ అయ్యిందని, పరీక్షలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌ను మంగళవారం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లాతో కూడిన వెకేషన్ బెంచ్ విచారించింది. ఈ ఆరోపణలు నీట్ పరీక్ష పవిత్రతనే ప్రభావితం చేసేలా ఉన్న నేపథ్యంలో తమకు సమాధానాలు కావాలని కేంద్రం, ఎన్టీఏను ధర్మాసనం ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం, ఎన్టీఏతో పాటు బీహార్‌లో మాల్‌ప్రాక్టీస్ జరిగిందనే ఆరోపణలతో ఆ రాష్ట్ర ప్రభుత్వానికి సైతం నోటీసులు జారీ చేసింది. జూలై 8న సాధారణ ధర్మాసనం ఈ అంశాన్ని విచారిస్తుందని పేర్కొన్నది. ఇదే అంశంపై శివాంగి మిశ్రాతో మరో తొమ్మిది మంది విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లను కూడా కలిపి విచారించనున్నట్టు తెలిపింది. అప్పటిలోగా సమాధానాలు తెలియజేయాలని ఆదేశించింది. కాగా, నీట్ యూజీ పరీక్షలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో వైద్యవిద్యా ప్రవేశాలకు నిర్వహించే కౌన్సెలింగ్ జరగకుండా స్టే ఇవ్వాలని విద్యార్థుల తరపు న్యాయవాది మాథ్యూస్ జే నెడుంపర చేసిన విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. స్టే విధించబోమని, కౌన్సెలింగ్ కొనసాగుతుందని › 7వ పేజీలో





